గాంధీ, అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

- దేశంలో వారి ఆశయాలను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోంది
- మహాత్మ మునిమనువడు తుషార్‌గాంధీ

సమావేశంలో మాట్లాడుతున్న మహత్మగాంధీ మునిమనువడు తుషార్‌గాంధీ

అచ్చంపేట, జనవరి 11 : గాంధీ, అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని మహా త్ముడి మునిమనువడు తుషార్‌గాంధీ పిలుపునిచ్చారు. దేశంలో వారి ప్రతిబింబాలు, ఆశ యాలను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్ చేపట్టిన 'బా ఫూటలో సత్యశోధన' పాదయాత్ర శనివారం అచ్చంపేటకు చేరింది. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలకగా.. తుషార్‌గాంధీ మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్ర హానికి, అంబేద్కర్, రాజీవ్ విగ్ర హాలకు పూలమాల వేశారు. అనంతరం కన్యాక పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగిన పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు. తుషార్‌గాంధీ మాట్లాడుతూ పౌరులు దేశ ఔన్నత్యాన్ని, గుర్తింపును కొనసాగించేలా మహనీయుల ఆశయాలు, ఆదర్శాలను అనుసరించి అడుగులు వేయాలన్నారు. వందరో జుల పాటు వెయ్యి కిలోమీటర్లు మేరకు బాపు ఆశ యాలను ముందుకు తీసు క్లేందుకు నేటితరం యువత, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా కృషిచేసిన విజయ్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల ఆదర్శాలను ముందుకు తీసు క్తొన్నట్లు చెప్పారు. రిటైర్డ్ ప్రొఫెసర్ విజ య్‌కుమార్ మాట్లాడుతూ తాను 33ఏళ్లుగా వివిధ హో దాల్లో ఉద్యోగం చేసినప్పుడు కలగని అనుభూతి, సంతోషం కలి గిందన్నారు. కార్యక్రమంలో గాంధీ స్మారక నిధి జాతీయ కార్యదర్శి సంజయ్ సింగ్, టీశాట్‌సీఈవో వేణుగోపా ల్‌రెడ్డి, తెలంగాణ గాంధీస్మారకనిధి అధ్యక్షుడు సుబ్బారావు, రంగారావు, గాంధీకింగ్ ఫౌండేషన్ సర్వోదయ ప్రసాద్, గాంధీగ్లోబల్‌ఫ్యామిలీ రాజేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, కన్వీనర్ శ్రీనివాసులు, మురళిధర్, భీంపల్లి శ్రీకాంత్, సౌజన్య, పాల్గొన్నారు.

ఆటలతో స్నేహభావం పెంపొందుతుంది

గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

- ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 11 : ఆటలతో స్నేహభావం పెంపొందు తుందని ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని జిల్లాపరిషత్ మైదానంలో పోలీస్, ప్రెస్‌జట్టుల మధ్య ప్రెండ్లి క్రికెట్ పోటీని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆటల పోటీలు ఇరువురిమధ్య ఆప్యాయత, అన్యోన్యతలను పెంపొందిస్తుందన్నారు. పోటీతత్వం ఎప్పుడైనా స్నేహపూరిత వాతావరణంలో ఉండాలని సూచించారు. శనివారం క్రికెట్ పోటీల్లో టాస్ విన్ అయిన విలేకరుల జట్టు ఫీల్డింగ్ ఎంచుకున్నది. బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు విజయం సాధించింది. గెలు పొందిన పోలీస్ టీంకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పోలీసులు, విలేకరులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, జనవరి 11 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పార్టీ పరంగా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని మాడ్గుల మండలం దిలావర్‌ఖాన్‌పల్లికి చెందిన వెంకటయ్య, భీమయ్యలు కందుకూర్ మండలంలో జరిగిన రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందారు. పోస్టుమార్టం నిమిత్తం వారి మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ దవా ఖానకు తీసుకువచ్చారు. శనివారం దవాఖానలో వెంకటయ్య, భీమయ్య భౌతిక కాయాలపై పూలమాల వేసి నివా ళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బాధితకుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కల్వకుర్తి మండలాధ్య క్షుడు విజ య్‌గౌడ్, కాటన్‌మిల్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, మాజీ వైస్‌ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు బావండ్ల మధు, మనో హర్ రెడ్డి, శ్రీధర్, భగ తోంగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 11 : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతరెడ్డి తల్లి అచ్చమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీఎ మ్మెల్యే జైపాల్‌యాదవ్ పెద్దాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అచ్చమ్మ మృత డోనికి పూల మాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సాను భూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, వీరారెడ్డి, కొండల్, గణేశ్ తదితరులు ఉన్నారు.

సంఘీభావ సభకు వెళ్లిన మాదిగ ఉద్యోగులు

సభకు బయల్దేరిన మాదిగ ఉద్యోగులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 11 : ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబా డ్‌లో శనివారం నిర్వహించిన మాదిగ మేధా వు సంఘీభావ మహాస భకు జిల్లా నుంచి మాదిగ ఉద్యో గులు దాదాపు 100 మంది తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, లక్ష్మయ్య, బాలస్వామి, లక్ష్మయ్య, కురుమూర్తి, వెంకట య్య, సురేందర్, కుర్మయ్య, రమేష్‌చంద్ర, నారాయణ, మానస, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

రియల్ ఎస్టేట్

★ ప్రజా రియల్ ఎస్టేట్ కల్వకుర్తి టౌన్‌లో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మదలచిన వారు, కొనదలచిన వారు సంప్రదించండి.
సెల్: 9059211546.
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

అచ్చం పేట, జనవరి 11 : పట్టణంలోని ఆయా పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. పట్టణంలోని ఆదర్శనగర్‌లోని వెలాసిటీ పాఠశాల, మధురానగర్‌లోని జీఎన్ఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రాంగ ణాన్ని ముగ్గులతో అలంకరించి, భోగిమంటలు, గంగిరెద్దుల ఆటలు, ఎడ్ల బండిపై ఊరేగింపు చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు జరుపుకొనే సాంప్రదాయ పద్ధతులను కండ్లకుగట్టినట్లు చూపించారు. విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని కల్పించారు.

భోగిమంట

అచ్చంపేట పాఠశాలలో ఎడ్లబండ్లపై వెళ్తున్న ఉపాధ్యాయులు

సబ్‌స్టేషన్ స్థలాన్ని పరిశీలన

తిమ్మాజిపేట, జనవరి 11 : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఆదివారం ప్రారం భిం చున్న 33కేవీ సబ్‌స్టే షన్ స్థలాన్ని శనివారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పరి శీంచారు. రూ.3.50 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ సబ్‌స్టే షన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు. భలాన్‌పల్లి రోడ్డు నిర్మిస్తున్న ఈ సబ్‌స్టే షన్‌కు సంబంధించిన స్థలం పూర్తిగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట స్థానిక విద్యుత్ అధికారులు, నాయకులు ఉన్నారు.

వెల్టూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

ఉప్పునుంతల,జనవరి 11 : పెద్ద గ్రామ పంచాయతీ అయిన వెల్టూర్‌ను మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జగ తోడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి సుదూర గ్రామా లైన పెనిమిళ్ల, లత్తీ పూల్, గువ్వలోనిపల్లి, పిరట్యా న్‌పల్లి, అయ్యవారిపల్లి, రాయిచెడ్, ఈర టోనిపల్లి, పూరి యాతండా, సీబీతండా, సూర్యతండా తదితర గ్రామాలు మండలందూరం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని పేర్కొన్నారు.

రూ.2లక్షల విరాళం అందజేత

వెల్దండ జనవరి 11 : మండలకేంద్రంలో మడేలయ్య స్వామి ఆలయానికి సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రూ.2ల క్షాు విరాళం ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆలయ సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు.

15న వృషభరాజుల పోటీలు

పెద్దకొత్తపల్లి, జనవరి 11 : మండలంలోని పెద్దకార్పాముల గ్రామంలో 15వ తేదీన బండలాగుడు పోటీలు నిర్వ హిస్తున్నట్లు గ్రామ రైతులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యూక్యాటగిరి విభాగంలో నిర్వహించే పోటీల్లో మొదటిబ హుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.40వేలు, తృతీయ బహుమతిగా రూ.30 వేలు, నాల్గోబ హుమతిగా 20వేలు, ఐదోబ హుమతిగా రూ.10 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 81068 94468 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి, జనవరి 11 : మండల కేంద్రంలో దశరథం అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థికసా యాన్ని కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలస్వామి, పరశురా ములు ఉన్నారు.

వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అచ్చం పేట, జనవరి 11 : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నియోజకవర్గస్థాయి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. స్వామివివేకానంద 162వ జయంతిని పురస్కరిం చుకొని జీవిత చరిత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోటీలు ఏర్పాటు చేశారు. అచ్చం పేట, బల్మూర్, లింగాల మండలాల పరిధిలోని పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో ఎంఎస్ఎన్ ఎక్స్‌లెంట్ పాఠశాల నుంచి సంజయ్‌కుమార్ ప్రథమ బహుమతి, రెండో బహుమతి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అర్చన, ఎస్‌వీఆర్ స్కూల్ స్ఫూర్తి, యశ్వంత్, డ్రాయింగ్ పోటీలో మొదటి బహుమతి ఆక్స్‌ఫర్డ్ స్కూల్ శివ, ద్వితీయ బహుమతి బాలికల ఉన్నత పాఠశాల యాస్మిన్‌బేగం, తృతీయ బహుమతి లింగాల ప్రభుత్వ పాఠశాల చర ణ్ ఎంపిక గాకా వారికి బహుమ తులు అంద జేశారు. కార్యక్రమంలో ఏబీవీపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్తాల శంతన్, జీహె చ్ం సరళ, గోపాల్ పాల్గొన్నారు.

24 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

కల్వకుర్తి రూరల్, జనవరి 11 : కల్వకుర్తి పట్టణ సమీపంలో శనివారం తెల్లవారుజా మున పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వాహనంలో 24 క్వింటాళ్ల బెల్లం పట్టుకున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. శనివారం పోలీసులకు అశోక్‌లేలాండ్ వాహనంపై అనుమానంతో వాహనాన్ని తనిఖీచేయగా అందులో 24 క్వింటాళ్ల బెల్లం, 40కిలోల ఆలంను వాహన డ్రైవర్ సోహెల్, జహీరా బాద్‌కు చెందిన నేనావత్ మహేశ్ అనే ఇద్దరు ఉప్పునుంత లకు చెందిన వ్యాపారితో కలిసి అక్రమంగా బెల్లంను రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై వెల్లడించారు.

ప్రజాసమక్షంలో ఇండ్లు కేటాయించాలి

బల్మూర్, జనవరి 11 : ఇందిరమ్మ ఇండ్లు నిజ మైన పేదలకు గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజాసమ క్షంలో లబ్ధిదారుల ఎంపిక చేయాలని సీపీఎం నాయకులు దేశ్యా నాయక్ అన్నారు. శనివారం బల్మూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామసభలను నిర్వ హించి అధికారులు నిజ మైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అధికార పార్టీ నాయకులు, వారి కార్యకర్తలకు ఇండ్లు మంజూరు చేసుకొని ప్రజలకు మభ్య పెట్టేందుకే అధికారులచే సర్వేలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, లాలఅహ్మద్, రాయుడు, ఆంజనేయులు, కృష్ణయ్య, లక్ష్మణ్, బాలు తదితరులు ఉన్నారు.

గ్రామీణరోడ్ల అభివృద్ధే ప్రభుత్వలక్ష్యం

సర్వారెడ్డిపల్లిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, జనవరి 11 : గ్రామీణరోడ్లతో పాటు గిరిజన తండాల రోడ్లను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. రూ.55 కోట్లు మంజూ రైన నిధులతో చేపట్టనున్న వివిధ గ్రామీణ రోడ్ల పనులకు సర్వారెడ్డిపల్లి గేటు సమీపంలో శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెం ట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్వారెడ్డిపల్లి గేటు నుంచి వయా వంగూరు, కొండారెడ్డిపల్లి నుంచి కల్వకుర్తి మండలం తిమ్మరా శిపల్లి వరకు రోడ్డును డబుల్‌గా మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేపీఎన్ రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ పండిత్ రావు, తాసీల్దార్ మురళీమో హన్, ఎంపీడీవో విజయభాస్కర్, నాయకులు పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేశ్‌గౌడ్, వేమారెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

చారకొండ, జనవరి 11 : పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని దొంతులగుట్ట తండా, తిమ్మాయిపల్లికి చెందిత బాధితులకు హస్లీ, ముత్యాలకు సీఎం సహాయనిధి ద్వారా మంజూ రైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంక టొగ్‌డ్, నాయకులు బలరాంగౌడ్, జైపాల్, సాయికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో బ్రహోత్సవాల సందడి

యాగశాలో పూజలు చేస్తున్న ఈవో దంపతులు

శ్రీశైలం, జనవరి 11 : శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహోత్సవ వేడుకలు శాస్త్రోక్తంగా ప్రారంభమ య్యాయి. ఈవో శ్రీనివాసరావు దంప తులు శనివారం ఉదయం సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో ముఖద్వారం నుంచి ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం లోక కల్యాణం కాంక్షిస్తూ మకర సంక్రమణ పుణ్యకాలంలో ఏడు రోజుల పాటు పంచాహ్నిక దీక్షతో ఉత్సవాలు ఘనంగా జరగాలని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను కోరుకున్నారు. సాయంత్రం అంకురార్పణలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని మట్టిని తీసుకుని 9 పాలికలలో వేసి నవ ధాన్యాలను అంకురారోపింజేసే క్రతువును ఘనంగా చేశారు. తెలుగురాష్ట్రాలనుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులతో క్షేత్రం సందడిగా మారింది.

ఘనంగా వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ

పెంట్లవెల్లిలో వడ్డెఓబన్న విగ్రహం ఎదుట సంఘం నాయకులు

పెంట్లవెల్లి, జనవరి 11: మండల కేంద్రంలోని వడ్డె క మ్యూనిటీ భవనం ఎదుట శనివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఓబన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని సంఘం సభ్యులు పెద్దసం ఖ్యలో విగ్రహావిష్కర ణలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్య క్షుడు ఆంజనేయులు, ఉపాధ్య క్షుడు పెంటయ్య, కార్యదర్శి డీజే మధు, కోశా ధికారి ఎల్లయ్య, సభ్యులు నర్సింహ, కృష్ణయ్య, కొండలు, భాస్కర్, చిన్నమో తాలి, శివ, మాసూం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయంతి

పెద్దకొత్తపల్లి, జనవరి 11 : మండలకేంద్రంలో శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం నర్సింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఇన్ ఛార్జి కురుమూర్తి, మల్లేశ్, రమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొతపల్లిలో..

హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్ జనవరి 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమా లీకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ అన్నారు. శనివారం పట్టణంలో పట్టణంలో హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి సంపన్న వర్గాలకు అనుకూలంగా నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్లకు కట్టబెట్టిందని దుయ్యబట్టారు. హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతిఏటా రెన్యువల్స్ రూపంలో రూ.లక్షల చెల్లిస్తున్నా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమా లీకు అడ్డాలుగాని, విశ్రాంతి భవానా లు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరిం చ పోతే హమాలీలను సమీకరించి పెద్దఎ త్తు ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘంనాయకులు సత్యం, పకీ ర, బిచ్చన్న , రాముడు, సూరి, రాంచందర్, శివ, శ్రీను, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

నల్లమలవాసులు మహానంది జాతీయపురస్కారాలు

జాతీయ పురస్కారాన్ని అందుకుంటున్న కళాకారుడు నెల్లికంటి వీరేశ్

అమ్రాబాద్, జనవరి 11 : నల్లమల ప్రాంత మైన పదరకు చెందిన కళాకారుడు డప్పు శ్రీకాంత్ మాస్టర్, మండలంలోని చిట్లంకుంట గ్రామానికి చెందిన కోలాటం మాస్టర్ నెల్లికంటి వీరేశ్ మహానంది జాతీయ పురస్కారాలను శనివారం అందుకున్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలుగు వెలుగు సాహితీవేదిక, విశ్వవి జ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, కాళోజీ తెలు గు బుక్ ఆఫ్ రికార్డ్సు సంయుక్తంగా నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ త్యాగరాయగాన సభ కళా మెకట దీక్షా కళావేదికలో ఇద్దరికి మహానంది జాతీయ పురస్కారాన్ని సంస్థ ఫౌండర్ ఆఫ్ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజకుమార్‌లు ప్రతినిధులు అందజేశారు. జానపద నృత్యంలో కోలాట కళారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు డప్పు నృత్యం ఏర్పాటుచేసి ఎన్నో ప్రశంసలు పొందిన వీరికి ఈ అవార్డును అందిస్తున్నట్లు సంస్థ ప్రతిని ధులు తెలిపారు. నల్లమల కళాకారుడు డప్పు శ్రీకాంత్‌కు నంది అవార్డు రావడంపై కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ బృందం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కల్వకుర్తి, జనవరి 11 : మండలంలోని వెంక టాపుల్ గ్రామంలో శనివారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రాంరెడ్డి లయన్స్ కంటి దవా ఖాన చైర్‌పర్సన్ డాక్టర్ దామోదర్ రెడ్డి హాజరై దుప్పట్లు అందజేశారు. పేదప్రజలకు చేయుత కార్యక్రమాలు చేపట్టడంపై రాంచంద్రారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్య క్షుడు లక్ష్మారెడ్డి, నర్సింహా, రమేశ్, నర్సింహారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

కల్వకుర్తి, జనవరి 11 : మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన మౌనికకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూ రైన చెక్కును శనివారం బీఆర్ఎస్వీ మండలా ధ్య క్షుడు గణేశ్ పంపిణీ చేశారు. మౌనిక అనారోగ్యానికి గురై వైద్యసాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నది. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత సహకారంతో మౌనిక వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.15 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పీజేఆర్

బల్మూర్, జనవరి 11 : మండలంలోని గోదల్ గ్రామంలో మృతి చెందిన క్రిష్ణవేణి అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం విషయం తెలుసుకున్న పీజేఆర్ అధినేత జగ డ్వీర్‌రెడ్డి క్రిష్ణవేణి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివా ళులర్పించి అంత్యక్రియలకు ఆర్థికసాయం అంద జేశారు. మృతురాలి భర్తకు కాసీం అన్ని వి ధాలా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట రాజేశ్వర్‌రెడ్డి, ప్రతా పరెడ్డి, ముస్తాక్ ఉన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం

బల్మూర్, జనవరి 11 : ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసర మని మాజీ ఎంపీపీ అరుణ నర్సిం హారావు అన్నారు. శనివారం మండలంలోని కొండనాగులలో కేపీఎల్ క్రికెట్ పోటీలను ఆమె ప్రారం భిం చారు. గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా పోటీలను నిర్వ హిం చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు, యువకుల్లో ఉన్న నైపుణ్యత బయటకు రావడంతో క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఆడడం వలన గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.50 వేలు ఆనం డ్‌గౌడ్, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు వంగా గిరివర్ధన్ గౌడ్, తృతీయ బహుమతిగా రూ.20 వేలు అరుణ నర్సిం హారావు పలు వురుకు ప్రకటించారు. ఈ పోటీలు 10రో జుల పాటు కొనసాగుతుందన్నారు. కార్య క్రమంలో గిరివర్ధన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీపతిరావు, సుదర్శన్, చంద్ర మోహన్, పద్మ, సైదులు, పాపమ్మ, మశన్న, వెంకటయ్య, నారాయణ, బుచ్చన్న, శ్రీను, గంగాధర్, నర్సింహ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చారకొండ, జనవరి 11 : క్రీడలతో మానసికోలాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ నేత సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ యువత క్రీడల్లో రాణించి, మంచి గుర్తింపు పొందాలన్నారు. అదేవి ధంగా జూపల్లికి చెందిన సీపీఎం నేత ఎల్క శ్రీను అనారోగ్యంతో మృతి శనివారం మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని భాస్కర్‌రావు పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్త ఫాముజ్జు, నాయకులు వెంకటయ్యయాదవ్, బాలరాజు, జగపతి, కమలాకర్‌రావు, నూర్‌పా ష్‌యాక్, రాము లు యాదవ్, సిరాజ్, మల్లికార్జున్, క్రికెట్ నిర్వా హకులు ప్రశాంత్, తిరుపతి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బిజినేపల్లి, జనవరి 11 : ఈ నెల 9,10 తేదీల్లో జరి గిన తైక్వాండో పోటీల్లో మండలంలోని మహదేవుని పేట, మంగనూరు, వట్టెం గ్రామాలకు చెందిన 19మంది విద్యార్థులు తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచారు. వీరిలో ఐదు గురు విద్యార్థులు గోల్డ్ మెడ ల్‌తో పా టు